విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి గోపాల్

పరిగి, మార్చి 29 : విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని పరిగి మండల విద్యా శాఖ అధికారి ఎం.గోపాల్ సూచించారు. శనివారం స్థానిక జెడ్పీహెచ్ ఎస్ నం.1లో నిర్వహించిన పరిగి మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు శుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఏపీఏఏఆర్ జనరేషన్ సైతం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ ఏడాదికి సంబంధించిన విద్యార్థుల పరీక్షల ఫలితాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల యూనిఫార్మ్స్ కోసం క్లాత్ వచ్చిందని, మండల మహిళా సమాఖ్య వారికి కుట్టడానికి ఇస్తామన్నారు. ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యూనిఫారాలను విద్యార్థుల కొలతలతో కుట్టిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దిర్సంపల్లిలో సమస్యలు పరిష్కరించాలి

పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

దోమ, మార్చి 29 : మండల పరిధిలోని దిర్సంపల్లిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల నాయకుడు సత్తయ్య కోరారు. ఈ మేరకు శనివారం పంచాయతీ కార్యదర్శి రాజేశ్‌కు వినతిపత్రం అందజేశారు. జాబ్‌కార్డులు లేని కూలీలకు వెంటనే మంజూరు చేయాలని, సింగిల్ ఫేజ్ మోటర్‌ను పునరుద్ధరించాలని తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

పరిగి బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

పరిగి, మార్చి 29 : 2025-26 సంవత్సరానికి పరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది ఇబ్రహీంఖాన్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అందె విజయకుమార్ నేతృత్వంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా ఇబ్రహీంఖాన్, ఉపాధ్యక్షుడిగా ఉప్పరి ఆనంద్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.గోపాల్‌నాయక్, కోశాధికారిగా ముకుంద వెంకటేశ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు కొత్త అధ్యక్షుడు ఇబ్రహీంఖాన్‌కు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను పలువురు న్యాయవాదులు సన్మానించారు.

గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు శనివారం పరిగి నియోజకవర్గ గిరిజన నాయకులు స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని సన్మానించారు. - పరిగి, మార్చి 29

అంటరానితనం పాటిస్తే చర్యలు

- తహసీల్దార్ ఆనంద్‌రావు
- గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం

పరిగి : సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆనంద్‌రావు

పరిగి, మార్చి 29 : అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని పరిగి తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎస్సై సంతోశ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం పరిగి మండల పరిధిలోని జాఫర్‌పల్లిలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరు సమానమేనని, సమాజంలో ఎవరైనా అంటరానితనం తదితర వాటిని పాటిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవడం ద్వారా మరింత విజ్ఞానవంతులుగా మారాలని చెప్పారు. అన్నింటికీ చదువు ఒక్కటే పరిష్కారమని, ఒకరూ ఉన్నత చదువులు చదివితే ఆ కుటుంబమే మారిపోతుందని తెలిపారు. వివిధ రకాల చట్టాలపై వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప, ఏఎన్ఎం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పౌరులు తమ హక్కులు పొందాలి

బషీరాబాద్ : సమాజంలో పౌరులందరూ తమ హక్కులను పొందాలని తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని ఇస్మాయిల్‌పూర్‌లో శనివారం పౌర హక్కుల దినోత్సవ(సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు, బాధ్యతలను తెలుసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎదటి వ్యక్తి హేళన చేస్తే, కించపరిస్తే చర్యలు ఉంటాయన్నారు. ఒకరి హక్కులకు ఇంకొకరు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తమ హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయన్నారు. ప్రజల హక్కులపై చట్టంలో పొందుపర్చారని, ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా జీవించేందుకు రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి రాధిక, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

బషీరాబాద్ : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్

రైతులు పంట రుణాలు చెల్లించాలి

పెద్దేముల్, మార్చి 29 : రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘ అభివృద్ధికి తోడ్పాటునందించాలని పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి కోరారు. మండల పరిధిలోని ప్రాథమిక సహకార సంఘ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తట్టేపల్లి సహకార సంఘాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రూ.రెండు కోట్ల టర్నోవర్ ఉన్న సంఘాన్ని రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల మధ్యకు తీసుకొచ్చామన్నారు. రైతుల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నామని తెలిపారు. కేవలం పంట రుణాలతో పాటు ఎల్‌టీ లోన్‌లు ఇచ్చి రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పలువురు డైరెక్టర్లు మాట్లాడుతూ.. రుణాల వసూలు చేయడానికి వెళ్తే కొందరు రైతులు రుణమాఫీ చేసిన తర్వాత రమ్మని చెబుతున్నారని పేర్కొన్నారు. ఓ మహిళా రైతు తనకున్న రూ.80వేల రుణం చెల్లిస్తే, ఆమెకు తిరిగి రూ.80వేలే అప్పు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

రూ.లక్ష లోపు రుణాలు మాఫీ కాలే..

కొందరు రైతులకు రూ.లక్ష లోపు రుణం మాఫీ కాలేదని తట్టేపల్లి పీఏసీఎస్ వైస్‌చైర్మన్ అంజయ్య తెలిపారు. రుణమాఫీ కాకపోవడంతో పలువురు రైతులు రుణాలు చెల్లించడం లేదనాన్నారు. వారిపై వడ్డీ భారం పడుతుందన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయలేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డైరెక్టర్ రహీం మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఓట్లు వేశారని, ఇప్పుడు ఆ హామీని అమలు చేయకపోవడంతో రైతులు రుణాలు చెల్లించడం లేదన్నారు.

ఇబ్రహీంపట్నం, మార్చి 29 : పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా బస్సు సౌకర్యం కల్పించాలని ఉన్నతాధికారులు సూచించారు. ఆర్టీసీ అధికారులు మాత్రం విద్యార్థులకు సరైన సౌకర్యం కల్పించకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమయానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర స్థితిలో ప్రయాణిస్తున్నారు. మండల పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్రహీంపట్నానికి రావడానికి ఆటోలు, డీసీఎంలు, ట్రాక్టర్లతో వెళ్తున్నారు. ఈ దృశ్యాన్ని నమస్తే తెలంగాణ క్లిక్‌మనిపించింది.

పచ్చని మొక్కలు నేలమట్టం

ఇందర్‌చేడ్ మార్గంలో నేలకొరిగిన మొక్కలు

బషీరాబాద్, మార్చి 29 : పచ్చని చెట్లు... ప్రగతి మెట్లని, జీవకోటికి ప్రాణవాయువు అందించే మొక్కల ప్రాముఖ్యత తెలిసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హరిత హారం పథకాన్ని తీసుకొచ్చి ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి లక్షల మొక్కలను నాటించారు. అధికారుల నిర్లక్ష్యంతో పచ్చని మొక్కలు నేలమట్టమయ్యాయి. మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ నుంచి ఇందర్‌చేడ్ మార్గంలో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంక్‌కు పైపులైన్ కనెక్షన్ ఇచ్చేందుకు కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పైపులైన్ కోసం జేసీబీ యంత్రంతో కాల్వ తీశారు. అదే మార్గంలో హరితహారం పథకంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. నాటిన మొక్కలు పెద్దగా కావడంతో రోడ్డు మార్గంలో వచ్చే వారికి ఆహ్లాదాన్ని పంచుతూ స్వచ్ఛమైన గాలిని ప్రసాదిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో పైపులైన్ కోసం తవ్వకాలు జరపడంతో మొక్కలు నేలకొరిగాయి. దీంతో అటుగా వెళ్లే ప్రజలు, వృక్ష ప్రేమికులు మొక్కలు ఎంతో పచ్చగా ఏపుగా కళకళలాడుతుండే అంటూ చర్చించుకుంటున్నారు. ఎంతో కష్టపడి పెంచిన మొక్కలు క్షణాల్లో మట్టిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముస్లింలకు పండ్లు పంపిణీ

బొంరాస్‌పేట, మార్చి 29 : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని టీఎస్ యూటీఎఫ్ నాయకులు శనివారం ముస్లింలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి అలీ ముద్దీన్, నాయకుడు మేరజ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం అధికారికంగా ఏర్పాటు ఇఫ్తార్ విందులో శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, అదనపు కలెక్టర్ సుధీర్ పాల్గొన్నారు. - వికారాబాద్ మార్చి 29

అసత్య ఆరోపణలు మానుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్

ఇబ్రహీంపట్నం, మార్చి 29 : బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఆమెపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బీఆర్ఎస్వీ చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆమె ఊరూరూ తిరుగుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా నిలిపారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడి అసెంబ్లీలో పెట్టేలా కల్వకుంట్ల కవిత పోరాడారని తెలిపారు. అలాగే 18ఏండ్లు నిండిన మహిళలకు స్కూటీలు ఎక్కడని వారికి తోడుగా ఉద్యమం చేస్తున్నారని తెలిపారు. బల్మూర్ వెంకట్.. అసత్య ఆరోపణలు మానుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

WANTED

★Wanted Service Boys & Security Guards to work in Twin Cities. Salary: 15,000/- + ESI & PF. Free Accommodation for Service Boys. Age: up to 35 years. Contact No. 9133377644/45/48.
NT-Mahesh

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మేస్త్రీలకు శిక్షణ.. సర్టిఫికెట్ల అందజేత

సర్టిఫికెట్లు అందుకుంటున్న మేస్త్రీ శేఖర్

కేశంపేట, మార్చి 29 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చిన శిక్షణ పొందిన మేస్త్రీలకు కలెక్టరేట్‌లో పీడీ చాంప్లానాయక్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సర్టిఫికెట్లను అందజేసినట్లు గ్రామానికి చెందిన శేఖర్, సాయిలు తెలిపారు. మండల పరిధిలోని పోమాల్‌పల్లి గ్రామాన్ని ఫైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇంటిని ఎలా నిర్మించుకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్న విషయమై మేస్త్రీలకు శిక్షణ ఇచ్చారని తెలిపారు. హౌసింగ్ ఏఈ కరుణాకర్‌రెడ్డి కృషితో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న జేఎన్‌టీయూహెచ్ ప్రిన్సిపాల్ వెంకట నర్సింహారెడ్డి

విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

ఆదిబట్ల, మార్చి 29 : ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జేఎన్‌టీయూహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట నర్సింహారెడ్డి అన్నారు. శనివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడలోని శ్రీవిశ్వేశ్వరయ్య కళాశాలలో ఉద్భవ్ 2025 వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తాము కన్న కలలు నిజం చేసుకోవాలని తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్‌ను ఎలా తీర్చి దిద్దుకోవాలో వివరించారు. కళాశాల చైర్మన్ కస్సా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కళాశాల న్యాక్ ఏ గ్రేడ్ అటానమాస్ స్థాయిని పొందిందని కళాశాలలోని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా వసతులు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, కోశాధికారి రాములు, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్, డైరెక్టర్లు రఘుపతి, శశిధర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

WANTED TEACHERS
Wanted Trained / Untrained Teachers to Teach English, Phy. Science, Gen. Science, Social Studies & Pre-Primary, Primary and High School.
ACADEMIC INCHARGE with experience
Apply on or before 03-04-2025
Attractive Salary
Principal
NEW NALANDA HIGH SCHOOL
English Medium
Saipur, Tandur, Vikarabad Dist.
Ph: 9642992280, 9000533824

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

12 మంది బైండోవర్

సిటీబ్యూరో, మార్చి 29 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని కూకట్‌పల్లి, మాదాపూర్, గచ్చిబౌలి ఠాణాల పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్(ఎహెచ్‌టీయూ)పోలీసులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో వ్యభిచారం నిర్వహిస్తున్న 12 మంది మహిళలు, యువతులను పట్టుకుని కేసులు నమోదు చేశారు. కొంత కాలంగా కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్, మాదాపూర్ ప్రాంతాల్లో వ్యభిచారం జరుగుతున్నదన్న సమాచారం అందుకున్న ఏహెచ్‌టీయూ పోలీసులు శుక్రవారం రాత్రి ఆయా ప్రాంతాల్లో దాడులు జరిపారు. ఈ దాడుల్లో కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్, భాగ్యనగర్ బస్టాప్, కూకట్‌పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల్లో 12మంది యువతులు, మహిళలు విటులను ఆకర్షిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ఈ మేరకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ విభాగం డీసీపీ, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సృజన ఎదుట బైండోవర్ చేశారు.

పెరుగుతున్న వైద్య అనుబంధ వృత్తుల ప్రాముఖ్యం

మాట్లాడుతున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మంచాల రవీందర్

సిటీబ్యూరో, మార్చి 29 (నమస్తే తెలంగాణ): రోగ నిర్ధారణ, చికిత్స, సేవలలో వైద్య అనుబంధ వృత్తుల ప్రాముఖ్యం రోజురోజుకూ పెరుగుతోందని, వైద్యరంగంలో సాంకేతికత అభివృద్ధి చెందడంతో ఈ విభాగానికి చెందిన నిపుణుల అవసరం కూడా పెరిగిందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మంచాల రవీందర్ అన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, వైద్య అనుబంధ వృత్తుల జాతీయ కమిషన్ సభ్యుడిగా ఎంపికైన నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్‌ను శనివారం రవీందర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వైద్య రంగంలో నాణ్యమైన సేవలు అందించడానికి సుశిక్షితులైన సాంకేతిక సిబ్బంది అవసరం ఏర్పడిందని, అందుకోసం ఈ వృత్తులకు సంబంధించిన సాంకేతిక నిపుణుల రిజిస్ట్రేషన్ చేయడానికి రాష్ట్ర కౌన్సిల్ అవసరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే రాష్ట్రస్థాయి కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య అనుబంధ వృత్తుల్లో శిక్షణ పొందిన, అర్హులైన సాంకేతిక సిబ్బంది విధిగా రాష్ట్ర స్థాయి కౌన్సిల్, జాతీయ స్థాయిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, నిమ్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

హృదయపూర్వక శుభాకాంక్షలు
నాపై ఎంతో నమ్మకం ఉంచి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు-తాండూర్ గా ఎన్నుకొన్నందుకు నాతోటి న్యాయవాదులకు మరియు సిబ్బందికి పేరు పేరునా నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తగిన న్యాయం చేస్తానని తెలుపుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు
అగ్గనూర్ పినమోని శ్రీనివాస్
న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తాండూర్ అడ్వొకేట్స్ అసోసియేషన్, వికారాబాద్ జిల్లా
రవీందర్ రెడ్డి-ఉపాధ్యక్షులు, పి. చంద్రశేఖర్ రెడ్డి-ప్రధానకార్యదర్శి
ఆంజనేయులు-సహాయ కార్యదర్శి, సోఫియా బేగం-ట్రెజరర్
జిలాని-జాయింట్ సెక్రటరీ, అరుణ-లేడీస్ రిప్రజెంటేటివ్
కార్యవర్గ సభ్యులు:
రామయ్యగౌడ్, మిట్టి మల్లయ్య, మస్తాన్ అలీ, ప్రకాష్